క్లుప్తంగా

ఎయిడ్స్ వ్యాధి నివారణపై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యుడు నవ్యకాంత్, తదితరులు

కల్లూరు: ఎయిడ్స్ వ్యాధి నివారణపై మండలంలోని పీహెచ్‌సీ నందు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ నవ్యకాంత్ అధ్యక్షతన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో నావ్యకంత్, లింగ్ వర్కర్ స్కీం సూపర్‌వైజర్ నిరోష మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలని, సుఖ వ్యాధుల లక్షణాల గురించి వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ లవ్‌కుమార్, డాక్టర్ శ్రీజన్య, హెల్త్ సూపర్‌వైజర్ విజయశ్రీ, వసంత, రామారావు, చార్లెస్, లింక్ వర్కర్ అనీల్‌కుమార్, ఏఎన్‌ఎమ్‌లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కల్యాణ మండపానికి స్థలం వితరణ

కల్లూరురూరల్: మండలంలోని చెన్నూరులోని కల్యాణమండపానికి రీడింగ్ రూం, లైబ్రరీ నిర్మాణానికి రూ.10 లక్షల విలువ చేసే స్థలాన్ని అదే గ్రామానికి చెందిన నడిపల్లి సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన సతీమణి సత్యావతి కుటుంబ సభ్యులు సోమవారం వితరణ చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రామారావు, సర్పంచ్ లక్ష్మీకాంతమ్మ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసరావు, యశోద, చక్రధరరావు, రాజేష్, సత్యావతి, జమలయ్య, వెంకటేశ్వరావు, సర్వేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

నలుగురిపై కేసు నమోదు

చింతకాని: మండలంలోని పందిళ్లపల్లి గ్రామానికి చెందిన బొందిళ్ల సత్యనారాయణ, భార్య లక్ష్మీ, కుమారులు శ్రీకాంత్, శ్రీనాథ్ లపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సత్యనారాయణ కుటుంబ సభ్యులు ఈ నెల 13న శుభకార్యానికి వెళ్తుండగా అదే సమయంలో పప్పుల వీరభద్రం తుమ్మటంతో అతనిపై గొడవ పడతారు. ఈ విషయంపై గ్రామపెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించగా సత్యనారాయణ నలుగురు కుటుంబసభ్యులతో కలిసి వీరభద్రాన్ని తిట్టి, కొట్టి బెదిరించారు. ఈమేరకు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పొదిల వెంకన్న తెలిపారు.

అదనపు కట్నం కోసం వేధిస్తున్న వ్యక్తిపై..
పెనుబల్లి: అదనపు కట్నం కోసం తిడుతూ కొడుతూ వేధిస్తున్నాడంటూ మహిళ ఫిర్యాదు చేయడంతో వియంబంజర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. మండలంలోని యడ్లబంజర్ గ్రామానికి చెందిన మౌనిక కల్లూరుకు చెందిన వలసాల కిషన్‌రావుతో 2020లో వివాహం అయ్యింది. వీరికి ఒక కుమారుడు. గత కొన్ని నెలలుగా కిషన్‌రావు అదనపు కట్నం తేవాలంటూ మౌనికను తిడుతూ, కొడుతూ దుర్భాషలాడుతుండటంతో సోమవారం మౌనిక వియంబంజర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో ఆమె భర్త వలసాల కిషన్ రావుపై 498 సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.సూరజ్ తెలిపారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

పెనుబల్లి: పెనుబల్లి గ్రామ శివారు మామిడి తోటలో పేకట శిబిరంపై వియంబంజర్ పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురు పేకాట రాయుళ్లను, రూ.7 వేలు నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి.సూరజ్ తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

కల్లూరు రూరల్: మండలంలోని రఘునాథగూడెం ఎస్సీ కాలనీలో సోమవారం షార్ట్ సర్క్యూట్ కారణంగా తాటాకుల గుడిసె దగ్ధమైంది. కాలనీలో జానపాటి సుదర్శనం కుమారుడు వెంకటేశ్వర్లు నివాసముంటుండగా, ఆయన కుటుంబసభ్యులతో కలిసి బంధువుల ఇంటికి వెళ్లారు. ఈక్రమంలో సుదర్శనం మధ్యాహ్నం నిద్రిస్తున్న సమయంలో షార్ట్ సర్క్యూట్‌తో నిప్పంటుకుంది. దీంతో స్థానికులు కేకలు వేయడంతో ఆయన బయటకు వచ్చినప్పటికీ మంటలు ఆర్పేలోగా ఇంట్లోని సామగ్రి పూర్తిగా కాలిపోయింది.

జర్నలిస్టుకు పలువురి పరామర్శ

సత్తుపల్లిటౌన్: ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై సత్తుపల్లి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టు యనమాల విజయ్‌ను పలువురు పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు తెలుసుకున్నారు. ఆయనను పరామర్శించిన వారిలో కొండూరు సుధాకర్, గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డితో పాటు మల్లిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మందపాటి రవీందర్‌రెడ్డి, కొత్తూరు కోటేశ్వరరావు, అజీజ్, దయాకర్, మానస నాని తదితరులు ఉన్నారు.

పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు

- ఘనంగా హరిత దినోత్సవం
- మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు



కొణిజర్ల : మొక్క నాటుతున్న ఎమ్మెల్యే రాములునాయక్



బోనకల్: హరితోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ సీఈఓ అప్పారావు



సత్తుపల్లిరూరల్: మొక్క నాటుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, కమాండెంట్ సయ్యద్ జమీల్‌బాషా

సత్తుపల్లి/సత్తుపల్లిరూరల్: పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సత్తుపల్లి నీలాద్రి అర్బన్‌పార్కులో అటవీశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మండలంలోని గంగారం 15వ బెటాలియన్‌లో ఎమ్మెల్యేతో పాటుగా కమాండెంట్ సయ్యద్ జమీల్‌బాషా, అధికారులు, నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.10వేల కోట్లతో 273 కోట్ల మొక్కలు నాటారని, 19వేలకు పైగా పల్లె ప్రకృతి వనాలు, 109 అర్బన్ పార్కులను ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజలందరు హరితహారంలో భాగస్వాములై మొక్కలునాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అనంతరం అటవీశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందించారు. అడవిలోని ప్రకృతి అందాలతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబీషన్ ఆకట్టుకుంది.

సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో.. సత్తుపల్లి పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఏసీపీ రామానుజం, సీఐ టి.కరుణాకర్‌లు పోలీస్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాము, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాలల్లో ఎఫ్‌డీఓ వి.మంజుల, ఆర్డీఓ సూర్యనారాయణ, ఏసీపీ రామానుజం, రేంజర్ కె.వెంకటేశ్వర్లు, చైర్మన్ కూసంపూడి మహేష్, తహశీల్దార్ శ్రీనివాసరావు, కొత్తూరు ఉమామహేశ్వరరావు, వనమా వాసు, కూసంపూడి రామారావు, ఎస్‌కె.రఫీ, మట్టా ప్రసాద్, అద్దంకి అనీల్, నాగలక్ష్మి, రాజు, రఘు, అదనపు కమాండెంట్ అంజయ్య, సీఐ టి.కరుణాకర్, సహాయ దళాధిపతులు ఎం.ఉదయ్‌భాస్కర్ రావు, ఆర్.నాగేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు, ఎంపీపీ హైమావతి, సర్పంచ్‌లు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి, ఎంపీడీఓ సుభాషిణి, ఈజీఎస్ ఏపీఓ బాబురావు, జెడ్పీటీసీ రామారావు, ప్రజాప్రతినిధులు, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.

మునగాల, న్యూలక్ష్మీపురం గ్రామాల్లో..
మధిర/ముదిగొండ: సీఎం కేసీఆర్ తెలంగాణలో యజ్ఞంలా హరితహారాన్ని నిర్వహిస్తున్నారని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలాల్లోని మునగాల, న్యూలక్ష్మీపురం గ్రామాల్లో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం మధిరలో సర్పంచ్ బుర్రి సునీత అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. అదే విధంగా మధిర సబ్ రిజిస్టర్ కార్యలయంలో జిల్లా రిజిస్టర్ అశోఖ్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లలిత, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గుర్రం రామారావు తదితరులు పాల్గొన్నారు.

బోనకల్, చిరునోముల గ్రామాల్లో..
బోనకల్: మండలంలోని బోనకల్, చిరునోముల గ్రామాల్లో హరితోత్సవ కార్యక్రమాన్ని జెడ్పీ సీఈఓ వింజం అప్పారావు సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఈజీఎస్ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వేణుమాదవ్, ఎంపీఓ శాస్త్రీ, ఎంపీపీ సౌబాగ్యం, సర్పంచ్ సైదానాయక్ రవి, పంచాయతీ కార్యదర్శులు కిరణ్, అర్జున్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాతండా పంచాయతీలో..
కొణిజర్ల: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని రాజ్యాతండా ధర్మస్థలిలో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన 10ఏళ్ల కాలంలో కోట్లాది మొక్కలు నాటి తెలంగాణను సీఎం కేసీఆర్ హరిత తెలంగాణగా మార్చారన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రమా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఏపీడీ జయశ్రీ, సర్పంచ్ సురేష్, ఎంపీటీసీ అనూష, ఎంపీడీఓ రమాదేవి, తహసీల్దార్ సైదులు, ఎంపీఓ ప్రభాకర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు చిరంజీవి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కప్పలబంధంలో..
కల్లూరు: మండలంలోని కప్పలబంధం రెగ్యులేటర్ వద్ద సాగర్ కెనాల పక్కన పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. అదే విధంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో కల్లూరు ఏసీపీ రామానుజం ఆధ్వర్యంలో పోలీసులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో సీఐ హనూక్, ఎస్సై పి.రఘు, ఏఎస్సై పుల్లారావు, రైతు సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, ఈఓ సీహెచ్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్‌లో..
ఎర్రుపాలెం: మండలంలోని ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సురేష్, ప్రభుత్వ పాఠశాలల్లో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీపీ శిరీష మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ రామకృష్ణ, సర్పంచ్ అప్పారావు, ఎంపీటీసీలు మస్తాన్‌వలీ, కిశోర్, రామకోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ పద్మావతి పాల్గొన్నారు.



మధిర: మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్



సత్తుపల్లి: పోలీస్ స్టేషన్‌లో మొక్క నాటుతున్న ఏసీపీ రామానుజం, సీఐ కరుణాకర్



చింతకాని : లచ్చగూడెంలో మొక్క నాటుతున్న కొండబాల కోటేశ్వరరావు

లచ్చగూడెంలో..
చింతకాని: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలో సోమవారం హరిత ఉత్సవాన్ని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని లచ్చగూడెంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పర్చగాని తిరుపతి కిషోర్, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్‌తో పాటు గురిజాల హన్మంతరావు, మంకెన రమేష్, పెంట్యాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి: మండలంలోని అడవిమల్లేలలో నిర్వహించిన హరితహారంలో సర్పంచ్ అశోక్ కుమార్‌తో పాటు ఎంపీడీఓ మహాలక్ష్మి, ఎంపీఈఓ వాల్మీకి కిషోర్ తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

వేంసూరు: మండలంలోని 26 గ్రామ పంచాయితీల్లో హరితహారం కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో సర్పంచ్‌లు అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు హరితహారంలో పాల్గొని మొక్కలు నాటారు.

కౌలు చెల్లించకుంటే కఠిన చర్యలు

కారేపల్లి : కౌలు చెల్లించకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని దేవాదాయశాఖ కొత్తగూడెం డివిజన్ ఇన్‌స్పెక్టర్ బేల్‌సింగ్ అన్నారు. ఈ సందర్భంగా కారేపల్లి మండలంలో ఉసిరికాయలపల్లి శ్రీ కోటమైసమ్మ ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఆలయ పరిసరాలు ప్రకృతి వనంగా మారాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాలతో కారేపల్లి మండలంలోని ఆలయ ట్రస్ట్ భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దానిలోభాగంగా ట్రస్ట్ ఎంజాయ్‌మెంట్ సర్వే చేస్తూ, భూములకు హద్దురాళ్ళు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఓ వేణుగోపాలాచార్యులు, జోనల్ సర్వేయర్ అనీల్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకుడు కైలాస శర్మ, సిబ్బంది మూడు మోహన్ చౌహన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

వైరారూరల్: మండలంలోని పాలడుగు గ్రామంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ పర్యటించారు. ఈ క్రమంలో పాలడుగులో గత 15 రోజుగా మంచినీరు రాక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆయనకు తెలిపారు. దీంతో మిషన్ భగీరథ ఈడీ, ఏఈలకు ఫోన్‌లో సమస్యను వివరించి మరోమారు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించిన అధికారులు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

మత్స్యకారుడికి చిక్కిన భారీ చేప



భారీ చేపతో హుస్సేన్

వైరా: వైరా రిజర్వాయర్‌లో ఓ మత్స్యకారుడికి సోమవారం భారీ చేప చిక్కింది. వైరాకు చెందిన షేక్ సైదా హుస్సేన్ చేపల వేటకు వెళ్లగా సుమారు 12 కేజీల బరువైన చేప వలలో పడింది. దీంతో ఆయన భారీ చేపతో ఫొటోలు దిగుతూ ఆనందపడ్డాడు.

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులు

మధిర/కారేపల్లి: మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి ఆ సంఘాల మధిర నియోజకవర్గ అధ్యక్షుడు ఆళ్ల కృష్ణ, వైరా నియోజకవర్గ కోఆర్డినేటర్ పగడాల మంజుల ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాయకులు మధిర, కారేపల్లి తహసీల్దార్లు కృష్ణ, శ్రీనివాసరావు లకు వినతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రం వ్యాప్తంగా 40 లక్షల మంది మున్నూరు కాపులు ఉన్నారని, అందులో పేద, మధ్య తరగతి వారే ఎక్కువగా ఉన్నారన్నారు. వారు అనేక ఇబ్బందులతో ఆర్థికంగా సతమతమవుతూ ఉన్నారని వారి సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలని తెలిపారు. కోకాపేటలో మున్నూరు కాపులకు ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల భూమి, రూ.5 కోట్ల నిధులు సరిపోవటం లేదని తెలిపారు. జనాభా నిష్పత్తి ప్రకారం ఈ నిధులను రెట్టింపు చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మున్నూరు కాపు సంఘం నాయకులు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు, శ్రీపాలశెట్టి వెంకట్రావు, తాండ్ర తిరుమల రావు, ధనిశెట్టి సంపత్, గమిడి నరసింహారావు, రామారావు, సుధాకర్, రమేష్, శ్రీను, సర్వయ్య, సురేష్, సత్యం, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఘనంగా రాహుల్ జన్మదిన వేడుకలు



వైరా: కేక్ కట్ చేస్తున్న పీసీసీ రాష్ట్ర కార్యదర్శి రంగారావు, పీసీసీ సభ్యుడు రామ్మూర్తి నాయక్



కల్లూరు: ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



సత్తుపల్లి: ప్రభుత్వాస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న కోటూరి మానవతారాయ్

వైరా/సత్తుపల్లి/కల్లూరు/కల్లూరురూరల్/ఎర్రుపాలెం/కొణిజర్ల: ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను వైరా, సత్తుపల్లి, కల్లూరు, కల్లూరురూరల్, ఎర్రుపాలెం, కొణిజర్ల మండలాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైరాలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి కట్ల రంగారావు, పీసీసీ సభ్యుడు ధరావత్ రామ్మూర్తి నాయక్‌లు, కల్లూరురూరల్ నుంచి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో.. ఎర్రుపాలెంలోని బనిగండ్లపాడు గ్రామంలో మండల కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కొణిజర్లలో సర్పంచ్ సూరంపల్లి రామారావులు కేక్‌కట్ చేసి రాహుల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కల్లూరులో అంబేడ్కర్ విగ్రహం వద్ద మట్టా దయానంద్ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలి వచ్చారు. సత్తుపల్లి ప్రభుత్వాస్పత్రిలో రోగులకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ పండ్లు, బ్రెడ్‌ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలోనే ప్రజలకు మేలు జరుగుతుందని, పార్టీ అధికారంలోకి రాగానే వరంగల్ డిక్లరేషన్‌ను అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమాలల్లో ఐఎన్‌టీయూసీ సెంట్రల్ కౌన్సిల్ సెక్రటరీ రావి నాగేశ్వరరావు, గాదిరెడ్డి సుబ్బారెడ్డి, రామిశెట్టి సుబ్బారావు, ఐ.కృష్ణ, ఫజల్ బాబా, కాంతారావు, సమ్మద్, బాజీ, ప్రసాద్, కల్లూరులో.. కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా రాగమయి, నున్నా రామకృష్ణ, గాదె చిన్న కేశవులు, దామాల సురేష్, నరసింహారావు, రాము, ఫకృద్దీన్, పీసీసీ సభ్యుడు మనోహర్‌రెడ్డి, దుర్గాప్రసాద్, రఘుపతిరెడ్డి , శ్రీనివాసరెడ్డి, కృష్ణయ్య, కృష్ణారెడ్డి మధు, కృష్ణారావు, సీతారాములు ,పుల్లారావు, డాక్టర్ రవి, ఫకీర్ సాహెబ్, అఫ్రోజ్, సమీర్, సందీప్, రోహిత్, బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, యన్నం పిచ్చిరెడ్డి, వేమిరెడ్డి రామిరెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి, కంచర్ల వెంకటనర్సయ్య, జానీబాషా, బోసు, అనీల్, రాంబాబు, నాగబాబు, నరసింహారెడ్డి, మోక్షం, వెంకటేశ్వర్లు, ఏసుదానం తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో విద్యార్థుల ప్రతిభ



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో న్యూలిటిల్‌ఫ్లవర్స్ యాజమాన్యం

వైరా: జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్, నీట్ ఫలితాల్లో వైరాలోని న్యూలిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి ర్యాంకులు సాధించారు. ఈమేరకు సోమవారం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేశ్వరరావు, డైరెక్టర్ కుర్రా సుమన్ విద్యార్థులను అభినందించి మాట్లాడారు. తమ విద్యార్థులు బి.కీర్తనవర్మ 990వ ర్యాంకు, బి.శ్రీహేమ 2,080, ఆర్ శ్రీవేణి 2,632, ఎం.మనస్వి 3,934, జి.చైతన్య 4,605, నిఖిలశ్రీ 4,882, రాహుల్ ఆనంద్ 14,552వ ర్యాంకు సాధించారని తెలిపారు. అలాగే, నీట్‌లో ఎల్.సైదా త్రివేణి 1,036వ ర్యాంకు సాధించినట్లు చెప్పారు. తమ పాఠశాలలో 6వ తరగతి నుంచి ఐఐటీ ఫౌండేషన్‌తో శిక్షణ ఇస్తుండగా మెరుగైన ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాజీ మాథ్యూ, ఏఓ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సేవలు ప్రారంభం

సత్తుపల్లిటౌన్: దివ్యాంగ పిల్లల కోసం ప్రతి సోమవారం భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ సేవలు అందించబడతాయని సత్తుపల్లి ఎంఈఓ బి.రాములు తెలిపారు. సోమవారం భవిత పిల్లల కేంద్రంలో ఫిజియోథెరపీ సేవలను ప్రారంభించి మాట్లాడారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐఈఆర్పీలు సీహెచ్ విజయ్‌కుమార్, బి.శిరీష పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

చింతకాని: మండలంలోని తిమ్మినేనిపాలెం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ కోపూరి పూర్ణయ్య సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టివిక్రమార్క సిఫార్సు మేరకు మంజూరైన రూ.3.50 నిధులతో గ్రామంలో సీసీ రోడ్డును నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అబ్దుల్ నబీ, నాయకులు అంబటి వెంకటేశ్వర్లు, ఆళ్ల శ్రీనివాసరావు, మడుపల్లి రాంప్రసాద్, నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

రైతుల రుణమాఫీ చేయాలి



తల్లాడ: తహసీల్దార్ శ్రీలతకు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

సత్తుపల్లిరూరల్/తల్లాడ: బీఆర్‌ఎస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.లక్ష రుణ మాఫీని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం ప్రభుత్వాన్ని ఇమాండ్ చేసింది. రైతు సంఘం రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా ఆ సంఘం సత్తుపల్లి మండల కార్యదర్శి రావుల రాజబాబు ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ పి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. తల్లాడలో రైతు సంఘం జిల్లా నాయకుడు తాతా భాస్కర్‌రావు ఆధ్వర్యంలో తహసీల్దార్ గంటా శ్రీలతకు వినతి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మరికొద్ది నెలల్లో ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో రైతులకిచ్చిన హామీని తక్షణమే అమలు చేస్తేగాని అది ఆచరణలోకి వస్తుందన్నారు. అన్నదాతలను మోసం చేసే ప్రభుత్వాలు ఎక్కువకాలం మనుగడ కొనసాగించలేవని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు బుచ్చయ్య, సంఘం బాధ్యులు సర్వేశ్వరరావు, వెంకటేశ్వరరావు, వెంకటేష్, శీలం సత్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి మోహన్‌రావు, రామలింగేశ్వరరావు, జనార్ధన్, తాతా తిలక్, షేక్ మహబూబ్ అలీ పాల్గొన్నారు.

మాదిగలకు అన్యాయం

మధిర: మధిర నియోజకవర్గంలో ఒక ప్రజాప్రతినిధి మూలంగా మాదిగలకు అన్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ తెలిపారు. మధిర పట్టణంలో సోమవారం జరిగిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముదిగొండ మండలం వల్లాపురం గ్రామంలో డబుల్ ఇళ్లు, మూడెకరాల భూ పంపిణీ కార్యక్రమాల్లో మాదిగలకు అన్యాయం జరిగిందన్నారు. ఈ విషయంపై బహిరంగ చర్చకి సిద్ధమని అన్నారు.సమావేశంలో నాయకులు శ్రీను మాదిగ, ఏనూక మాదిగ, శ్యామ్, హనుమంతు, రమేష్, రాజేష్, రవీంద్ర ఉన్నారు.

పరిహారం అందించాలి

ఎర్రుపాలెం: ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ, పంట నష్టపరిహారం అందివకపోవడంతో ప్రభుత్వంపై రైతుల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వీరయ్య, నాయకులు జోగయ్య, సంజీవరావు, వెంకటేశ్వర్లు, సురేష్, రామకష్ణ, లాల, సాంబశివరావు, వెంకట్రామయ్య పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న జీఎంకు సన్మానం



రమేష్‌ను సత్కరిస్తున్న అధికారులు, ఉద్యోగులు

సత్తుపల్లిరూరల్: బదిలీపై వెళ్తున్న కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేష్‌ను సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో సోమవారం అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు సన్మానించారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్, ఐటీయూసీ సెంట్రల్ కౌన్సిల్ సెక్రటరీ రావి నాగేశ్వరరావు, ఐఎన్‌టీయూసీ జేవీఆర్ ఓసీ అధ్యక్షుడు నీలపాల రామారావు తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు. అలాగే, సత్తుపల్లి జేవీఆర్ ఓసీ, కిష్టారంలో కూడా అధికారులు, ఉద్యోగులు, యూనియన్ల నాయకులు, కాంట్రాక్టు ఉద్యోగులు సత్కరించారు. ఏజీఎం పర్సనల్ పి.సామ్యూల్ సుధాకర్, పీఓలు ఎస్.వెంకటాచారి, నర్సింహారావు, ప్రాజెక్టు ఇంజనీర్లు లక్ష్మణమూర్తి, రమణారావు, మేనేజర్లు నర్సింహారావు, బుడగమ్ రామకృష్ణ పాల్గొన్నారు. అలాగే, వివిధ సంఘాల నాయకులు ఎం.డీ.రజాక్, సమ్మయ్య, తిరుమల రావు, సురేష్, సుక్రు, బాలకృష్ణ, ఐ.కృష్ణ, ఫజల్, రహమాన్‌బాబా, కంభంపాటి కాంతారావు, మారబోయిన ప్రసాద్‌యాదవ్, బలుసుపాటి వెంకటేశ్వర్లు, వెల్లంపల్లి ఏడుకొండలు హాజరయ్యారు.

కొణిజర్ల ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్‌కు..
కొణిజర్ల: ఖమ్మం ఎస్‌బీఐ మేనేజర్‌గా బదిలీపై వెళ్తున్న యోగ మల్లేశ్వరరావుకి కొణిజర్లలో అందించిన సేవలకు పలువురు వినియోగదారులు సోమవారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు.

నూతన మేనేజర్‌గా అవినాష్..
ఎస్‌బీఐ కొణిజర్ల బ్రాంచ్ నూతన మేనేజర్‌గా ఏ.అవినాష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఖమ్మం ఏదులాపురం బ్రాంచ్ నుంచి కొణిజర్లకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా అక్కడి సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ రాంబాబు, స్థానికులు పాపినేని మంగపతిరావు, కోయిన్ని రామారావు, సురేష్, జానీ తదితరులు పాల్గొన్నారు.